సత్యం చెప్పలేని సమాజం: సుప్రీం కోర్టు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ఆపరేషన్ సింధూర్‌తో సాధించిందేమిటి: మహేశ్‌కుమార్ గౌడ్




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 140 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 18 మే 2025

# మహిళలే దేశానికి ఆదర్శం

- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,17(పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరి శీలించారు. అనంతరం మాట్లాడుతూ.. కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూ డా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసు కొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం.

వివరాలు 2లో

## పాక్‌పై దౌత్య యుద్ధానికి సిద్ధమైన భారత్..

- అఖిలపక్షం ఏర్పాటు




**న్యూఢిల్లీ,17(పిసిడబ్ల్యూ న్యూస్):**ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి, సరిహద్దు వద్ద చోటు చేసుకున్న ఉద్రిక్తతల క్రమంలో పాకిస్తాన్ పై భారత్.. దౌత్య యుద్ధానికి సిద్ధమైంది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచ దేశాలకు వివరించడానికి కేంద్ర ప్రభుత్వం.. అఖిలపక్షం ఏర్పాటు చేసి.. ఆ బృందాన్ని భాగస్వామ్య దేశాలకు పంపనుంది. ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ దాడి తర్వాత భారత్.. సరిహద్దు ఉగ్రవాదంపై నిరంతర పోరాటాన్ని తెలియజేసేందుకు మే నెల చివరిలో కేంద్ర ప్రభుత్వం ఏడుగురు అఖిలపక్ష ప్రతిని ధులను కీలక భాగస్వామి దేశాలకు పంపబోతోంది. ఈ అఖిలపక్షంలో కాంగ్రెస్ నుండి శశి థరూర్, బిజెపి నుండి రవిశంకర్ ప్రసాద్, జెడియు నుండి సంజయ్ కుమార్ ఝా, బిజెపి నుండి బైజయంత్ పాండా, డిఎంకె నుండి కనిమొళి కరుణానిధి, ఎన్‌సిపి

వివరాలు 2లో

## భారత్ క్షిపణి దెబ్బలు తిన్నాం

- పాక్ ప్రధాని షెహబాజ్ ఒప్పుకోలు



**ఇస్లామాబాద్,17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపరేషన్ సిందూరలో భాగంగా తమ దేశం భారతదేశపు క్షిపణుల దాడిలో తమ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసమైనట్లు పాకి స్థాన్ అంగీకరించింది. దేశ ప్రధాని షెహబాజ్

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

- తిరంగా ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య




**హైదరాబాద్,మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమ యస్ఫూర్తిని మెచ్చుకోవాల న్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు

వివరాలు 2లో

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

- కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు
- అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్



**హైదరాబాద్,మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** దశాబ్దాల పాటు- దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా,

వివరాలు 2లో

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
- హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం




**హైదరాబాద్,మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దాని పై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్య మంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని

వివరాలు 2లో



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,17(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, తరవాత అంతా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. దేశాభివృద్ధికి

వివరాలు 2లో

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

- భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత



**హైదరాబాద్,17(పిసిడబ్ల్యూ న్యూస్):** మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట దక్కింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై సహా 13 మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టి వేసింది. 2017లో శ్రీధర్‌బాబుతో పాటు- పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం

వివరాలు 2లో

## మహిళలే దేశానికి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తు న్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పొటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కు కుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## పాక్‌పై దౌత్య యుద్ధానికి సిద్ధమైన భారత్..

(మొదటి పేజీ తరువాయి)

నుండి సుప్రియా సులే, శివసేన నుండి ఏక్‌నాథ్ షిండే చోటు కల్పించారు.పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ.. "ఉగ్రవాదంపై భారత్ నిరంతర పోరాటం నేపథ్యంలో అఖిలపక్ష ప్రతినిధులు ఈ నెల చివర్లో UN భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామి దేశాలను సందర్శిస్తారు. అన్ని రూపాల్లో, వ్యక్తీకరణలలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో జాతీయ ఏకాభిప్రాయం, దృఢమైన విధానాన్ని అఖిలపక్ష ప్రతినిధులు ప్రదర్శిస్తారు. ఉగ్రవాదంపై శూన్య సహనం అనే బలమైన సందేశాన్ని వారు ప్రపంచానికి తెలియజేస్తారు" అని పేర్కొంది.

## ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి)

కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఇదే కీలకమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోం దన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలే దని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నా మనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.



## భారత్ క్షిపణి దెబ్బలు తిన్నాం

(మొదటి పేజీ తరువాయి)

షరీఫ్ తొలిసారిగా శనివారం ఈ విషయాన్ని వెల్లడించారు. తమ వైమానిక స్థావరాలకు ఎటువంటి ముప్పు జరగలేదని ఇంతకాలం పాక్ సైన్యం, నాయకత్వం చెపుతూ వచ్చింది అయితే ఇందుకు భిన్నంగా షరీఫ్ అధికారిక ప్రకటన వెలువడింది. భారత్ క్షిపణుల దెబ్బ భరించాల్సి వచ్చిందని, తమ దేశ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన తెలిపారు. ఈ నెల పదవ తేదీన ఉదయ ంపూట నమాజులు ముగించుకుని తరువాత ఈతకు వెళ్లానని ఈ దశలో తన సెక్యూర్డ్ ఫోన్ మోగిందని , తనకు సైనిక ప్రధానాధికారి జనరల్ సయ్యద్ అసిమ్ మునీర్ ఫోన్ చేశారని గుర్తు చేసుకున్నారు. దేశంలోని కీలకమైన నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌ను టార్గెట్‌గా చేసుకుని భారతదేశ అత్యంత శక్తివంతమైన క్షిపణుల దాడి జరిగింది.ఈ వైమానిక స్థావరం పరిసరాల్లోని కనుమలలోనే అత్యంత రహస్యంగా పాక్ అణ్వాయుధాలు దాచి ఉంచారని వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ నిల్వలకు ఏమైనా ముప్పు వాటిల్లిందా లేదా అనేది ప్రస్తావించకుండా పాక్ ప్రధాని క్షిపణి దాడులు జరిగాయి. వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని వివరించారు. తెల్లవారుజామున తనకు దాడి గురించి సమాచారం అందిందని తెలిపారు. భారత క్షిపణి దాడులను తిప్పికొట్టేందుకు చైనా ఆయుధ సంపత్తితో పాటు స్వదేశీ పరిజ్ఞానపు రక్షణవ్యవస్థలను వాడామని చెప్పారు. అయితే వైమానిక స్థావరాలకు ఏ మేరకు నష్టం వాటిల్లిందనేది చెప్పలేదు. సమీపంలో అణు స్థావరాలపై దాడి జరిగినట్లు, అక్కడ రేడియేషన్ జరిగి, స్థానికుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతున్నట్లు వచ్చిన వార్తలపై ప్రధాని స్పందించలేదు.

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్‌ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ పక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం -టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టె-ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది.రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరఫున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా విచారణ చేస్తున్న సందర్భంగా రైతుల హక్కులను కాపాడేందుకు వినతిపత్రాన్ని ఇవ్వాలని వెళ్లాము. అధికారం అండతో మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎనిమిదేళ్లపాటు ఈ కేసు నడిచింది. తాజాగా న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ప్రజా విజయం. రైతుల విజయం. పేదరైతు ఘోషను న్యాయస్థానం విన్నది. అధికారం ఉందని నాడు కేసులు పెట్టారు. పోలీసులను అడ్డగోలుగా వినియోగించు కున్నారు. కానీ, ఇవాళ ప్రజాస్వామ్యం ఉంది. చట్టాలను నమ్ముతూ మేం ముందుకు వెళ్తున్నాం. మాకు అధికారం ఉందని ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. భారాస ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా నిలవలేదు. దానిపైనా విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

## కొనసాగుతన్న సరస్వతీ పుష్కరాలు

**• పుణ్యస్నానం ఆచరించిన మంత్రి తుమ్మల**



**కాళేశ్వరం,మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుణ్య స్నానం ఆచరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలకు సహకరించారు. ఇకపోతే కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

## సత్యం చెప్పలేని సమాజం: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):**సామాజిక వ్యవహారశైలిలో కొట్టోచ్చే మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో పౌరులు అత్యధిక సంఖ్యలో ఎక్కడా సత్యం వైపు నిలబడటం లేదని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది ఇప్పటి సత్యం అయితే ఇది ఆవేదనాయుతం అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2017 లో జరిగిన భివాండి కార్పొరేటర్ (కాంగ్రెస్) మనోజ్ మహాత్రే హత్యోదంతంలో కేసువిచారణ క్రమంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అప్పటి హత్య ఘటనలో పలువురి వాంగ్మూలాలు ఇతరత్రా ఆధారాలు ఉన్నప్పటికీ , వేరే ఆధారాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి ఉంటోందని ప్రశ్నించారు.హత్యకేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ భాస్కర్ మహాత్రే బెయిల్ దరఖాస్తు విచారణ క్రమంలో న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం స్పందించింది. ఈరోజుల్లో ఎవరు కూడా నిజాలను చెప్పేందుకు ముందుకు రావడం లేదని, భయాలతో సామాజిక విలువలు అడుగంటుతున్నాయని, ఈ కేసు క్రమంలో సాక్షులను బెదిరించే తంతు సాగుతోందని, అయితే విలువల క్షీణత నేపథ్యంలో సత్యం మరుగునపడుతోందన్నారు.



## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

**• ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు**

**హైదరాబాద్,మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు

**• హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**

**హైదరాబాద్,మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని చెరువుల్లో మట్టి, నిర్మాణ వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువులపై నిఘా ఉంటుందని, మట్టిపోసిన వారిని సాక్ష్యాధారాలతో పట్టు-కుని క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. పలు రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టు ప్రతినిధులతో హైడ్రా కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన రంగనాథ్.. చెరువుల పరిరక్షణపై దిశానిర్దేశర చేశారు. బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్లు కలిసి.. మట్టిని ఎక్కడపోయాలో ముందుగానే ఒక అవగాహనకు రావాలని సూచించారు. అలా కాదని ఎవరికి వారు మట్టిని తరలించే పని కాంట్రాక్టర్‌కు అప్పగించాం.. ఆయన ఎక్కడ పోస్తే మాకేంటి అనేలా వ్యవహరిస్తే అందరిపైనా కేసులు పెడతామని హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మిగులుతాయని దగ్గర్లోని చెరువుల ఒడ్డున పడేస్తే వాహనాలు సీజ్ చేయడంతోపాటు డ్రైవర్, వాహన యజమాని, మట్టిని ఎక్కడి నుంచి తెస్తున్నారో సదరు నిర్మాణ సంస్థ యజమానిపై కూడా క్రిమినల్ కేసులు పెడతామన్నారు. శిఖం భూముల్లో కూడా మట్టి నింపరాదని సూచించారు. హైడ్రా పోలీసు స్టేషన్ కూడా అందుబాటు-లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా చెరువుల్లో మట్టిపోస్తున్నట్లు- గమనిస్తే హైడ్రా ఫోన్ నెంబర్ 9000113667తో పాటు- ఎక్స్ అకౌంట్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. చెరువులో మట్టి పోస్తున్న లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, మట్టిని సర్దుతున్న జేసీబీల వీడియోలను కూడా హైడ్రాకు పంపించాలని సూచించారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాటు- కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ ఇందులో భాగం కావాలని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ సింధూర్‌తో సాధించిందేమిటి: మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాక్ ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సింధూర్‌తో సాధించిందేమిటి.. కోల్పోయిందేమిటో చెప్పాలని ఆయన అన్నారు. మతం పేరిట రాజకీయాల్లో లబ్ధి పొందడం బిజెపికి పరిపాటి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ కోసం సంవిధాన్ బచావో కమిటీ వేస్తామని తెలిపారు. 2026లో డీలిమిటేషన్ దృష్ట్యా.. పార్టీకి సలహాలు.. సూచనలు ఇచ్చేందుకు డీలిమిటేషన్ కమిటీ వేస్తామని అన్నారు.అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ బిఆర్‌ఎస్ పార్టీపై మండిపడ్డారు. ఉనికి కోసమే బిఆర్‌ఎస్ నేతల ఆరాటం అని.. కవిత, కెటిఆర్, హరీశ్‌రావుల మధ్య పోరు నెలకొందని అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి బిఆర్‌ఎస్ కనపడదు అని తెలిపారు. తాజాగా మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ.. మంత్రి వ్యాఖ్యలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసత్య ప్రచారంపై సైబర్‌క్రైమ్‌లో కొండ సురేఖ ఫిర్యాదు చేస్తారని స్పష్టం చేశారు. తెలంగాణ సిఎం మార్పు అనేది ప్రతిపక్షాల కల్పి కుట్ర అని అన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**• స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి పై సీఎంతో చర్చించిన ఎమ్మెల్యే కడియం • రూ.87కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు • త్రాగు నీటి వసతుల కోసం 20కోట్ల ప్రతిపాదనలు అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి • అతి త్వరలో మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు మంజూరు చేస్తానని హామీ**



**హనుమకొండ, మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై సీఎం గారితో చర్చించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన, కార్యాలయాల నిర్మాణం, అభివృద్ధి పనులకు సంబంధించి 87 కోట్ల ప్రతిపాదనలు ముఖ్యమంత్రి కి అందజేశారు. స్మశాన వాటికల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణకు డంపింగ్ యార్డ్, మున్సిపల్ కార్యాలయం, మీటింగ్ హాల్, టౌన్ హాల్, గెస్ట్ హౌస్, సమీకృత మార్కెట్ నిర్మాణం, థిమ్ పార్కుల ఏర్పాటు, ప్రధాన కూడళ్ళ అభివృద్ధి, విద్యుద్దీకరణ పనులకు సంబందించిన రూ. 87కోట్ల విలువైన ప్రతిపాదనలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రికి అందజేశారు. అలాగే మున్సిపాలిటీలో త్రాగు నీటి అవసరాలకు సంబందించి వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, అంతర్గత పైప్ లైన్ ఏర్పాటు వంటి పనులకు రూ. 20కోట్ల విలువైన ప్రతిపాదనలను సీఎంకి అందజేసి అమృత్ 2.0 పథకం కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. పై విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గారు అందజేసిన ప్రతిపాధనలను పరిశీలించి వీలైనంత తొందరలో మంజూరు ఇవ్వాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. దింతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఉన్నారు.

# దొంగ పట్టివేత

**రామడుగు, మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగుమండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో గత మూడు రోజుల క్రితం రెండిల్లలో చోరీ చేసి బంగారం వెండి తో పాటు నగదు ఎత్తుకెళ్లిన విషయం విధితమే. కాగా ఘటన జరిగిన మూడు రోజుల్లోనే ఆ దొంగతనం చేసిన దొంగ అయిన సింగరేణి కాలనీకి చెందిన బండారు శ్రీధర్ గా గుర్తించి అతన్ని పట్టుకోవడంతోపాటు అతని వద్ద నుండి దొంగిలించిన బంగారం, వెండితోపాటు నగదును స్వాధీనం చేసుకొని జైలుకు తరలించినట్టు శిక్షణ ఎస్ఐ సతీష్ శనివారం తెలిపారు.

# రైతులు ఎలాంటి వదంతులు నమ్మకండి

**• జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుంది • జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్ వెల్లడి**





**తొర్రూర్ ప్రతినిధి,మే 17(పీసీడబ్ల్యూ న్యూస్):** తొర్రూరు మండలంలో కొన్ని గ్రామాల రైతులు ఇతరుల వదంతాలు నమ్మి ఐకెపి సెంటర్ల ముందు ధర్నాలకు దిగుతున్నారు. కావాలని ఇతరులు చేస్తున్న వ దంతాలు నమ్మవద్దని మహబూబాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్ రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. తొర్రూరు మండలంలోని తొర్రూరు అమ్మాపురం ఐకెపి సెంటర్ల ముందు శనివారం రైతులు ధర్నా చేపట్టారు. ప్రతిరోజు లారీలు పెట్టినప్పటికీ రైతులు అదనపు లారీలు పెట్టి ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. యాసంగి 24- 25 కాలానికి సంబంధించి మహబూబాబాద్ జిల్లాలో ఇప్పటివరకు లక్ష 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని గత రబీ సీజన్లో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ మూడింతలు దిగుబడి పెరిగిందని అధికారుల అంచనా ప్రకారం దాన్యం సేకరణ ఇప్పటివరకు 75% పూర్తి అయినట్లు,జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అధికారులతో నిత్యం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ధాన్యం సేకరణ, తరలించడంలో సమర్థవంతంగా నిర్వహించడానికి 18 మండలాల తాసిల్దార్లు మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షకులుగా నియమించడం జరిగింది, జిల్లాలో వడ్ల కొనుగోలు సెంటర్లలో రైతుల వద్ద సేకరించిన ధాన్యం సుమారు 13వేల మెట్రిక్ టన్నులు త్వరగా మిల్లులకు చేరవేయడం జరిగిందని,కానీ రైతులు కొంతమంది వదంతులను నమ్మి ధర్నాలకు ఉపక్రమిస్తున్నారని,ఈ విషయం గురించి జిల్లా పౌరస పౌరసరఫరాల అధికారి ఏ ప్రేమ్ కుమార్ రైతులతో కొనుగోళ్ల సెంటర్ల నుంచి రైస్ మిల్లులకు దాన్యం తరలింపు గురించి ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించి రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండాక్షేత్రస్థాయిలో పకడ్బంది చర్యలు తీసుకుంటుందని డిఎస్ఓ తెలిపారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం

**- మాజీ సర్పంచ్ పద్మావతి వెంకన్న**



**ఖానాపూర్, మే 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** వేప చెట్టు తండా గ్రామపంచాయతీలో శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణం చేసిన డాక్టర్ మోతి కిరణ్ నవతా దంపతులు గుడి ప్రారంభోత్సవ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పూజాలు ఘనంగా నిర్వహించి హోమ కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్థానిక మాజీ సర్పంచ్ పద్మావతి వెంకన్న గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు టిఆర్ఎస్ మూడు రమేష్ స్వామి మరియు గురు స్వాములు హేమ విజయ్ రాజు మోహన్ నాజీ తారచంద్ చరణ్ బీమా స్వాములు మరియు మూడు కే నాయక్ ధరావత్ శ్రీను భాస్కర్ రెడ్డి మరియు కృష్ణ బాబు తండా పెద్ద మనుషులు మూడు మరియు గ్రామ పెద్దలు మహిళా మణులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు అనంతరం డాక్టర్ దంపతులకు గ్రామ మాజీ సర్పంచ్ ఘన సన్మానం నిర్వహించడం జరిగింది



# అడ్మిషన్ల పేరుతో ప్రైవేట్ టీచర్స్ ఒత్తిడి తగదు

**• టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు**




**ఖమ్మం, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** వేసవి సెలవుల్లో ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించినప్పటికీ కొన్ని విద్యాసంస్థలు అడ్మిషన్ ల పేరుతో, స్కూల్ క్యాంపెయిన్ కి తిప్పుతూ ప్రైవేట్ టీచర్స్ పై ఒత్తిడి తేవడం, వారిని మనోవేదనకు గురిచేయడం సరికాదని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ పోరం (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు. కొందరు ప్రైవేట్ టీచర్లపై విద్యాసంస్థలు తెస్తున్న ఒత్తిడిని శనివారం టిపిటిఎఫ్ దృష్టికి తీసుకువచ్చిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కొరకొప్పు రామారావు మాట్లాడుతూ... పాఠశాల పని వేళల్లో ప్రైవేట్ టీచర్లు పనిచేయటం సందర్భమే కానీ వేసవి సెలవుల్లో విద్యా సంస్థలకు సెలవులు ఇచ్చి కూడా అడ్మిషన్ల పేరుతో, స్కూల్ క్యాంపెయిన్ పేరుతో టీచర్లను తీవ్రమైన ఎండల్లో తిప్పటం కరెక్ట్ కాదని అన్నారు. జీవో నెంబర్ -1 ప్రకారం స్కూల్లో వచ్చే లాభాల్లో 50 శాతం ప్రైవేట్ టీచర్లకు జీతభత్యాల రూపంలో చెల్లించాలని, అలాకాకుండా తక్కువ జీతాలతో ఎక్కువ పని చేపించి, తక్కువ జీతం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మే నెల జీతభత్యాలు కూడా టీచర్స్ కు ఇవ్వాల్సి ఉన్నా కూడా మే నెల జీతం ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ట్రస్మా యాజమాన్య సంఘ విధానాలు ప్రైవేట్ టీచర్స్ కు విరుద్ధంగా నష్టం వచ్చే విధంగా ఉన్నాయని అన్నారు. ప్రైవేట్ టీచర్స్ కు పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు స్కూల్ యజమాన్యాలు కల్పించాలని, మే నెల జీతం కూడా ఇవ్వాలని ,ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సెలవు దినాన్ని క్రమం తప్పకుండా అమలుపరిచాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ నిబంధనలను పాటించని ప్రవేట్ స్కూల్స్ పైన జిల్లా విద్యాశాఖ అధికారులు, కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు 30 నుంచి 40 వరకు ప్రభుత్వ గుర్తింపు లేని ప్రైవేట్ స్కూల్స్ ఉన్నాయని, నూతన విద్యా సంవత్సరానికి ఆయా స్కూల్స్ యాజమాన్యాలు గుర్తింపు తెచ్చుకోవాలని డిమాండ్ చేశారు.జూన్ 12 స్కూల్ పున: ప్రారంభంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం కమిటీ ఆధ్వర్యంలో ట్రస్మా నాయకులను కలిసి టీచర్స్ డిమాండ్ల మీద వినతి పత్రం ఇస్తామని అన్నారు. అయినా కూడా యాజమాన్యాలు స్పందించకపోతే, టీపిటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల సహకారంతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజాధారణ చూసి ఓర్వలేకే రాహుల్ గాంధీపై అక్రమ కేసులు

**• నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ • అక్రమ కేసులు ఎత్తివేసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్**



**ఆత్మకూర్, మే17 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతు దేశ ప్రజలకు అండగా నిలుస్తు భరోసానిస్తున్న పార్లమెంటు ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ కి దేశంలో పెరుగుతున్న ప్రజాదారణ చూసి ఓర్వలేకనే బిజెపి మోడీ ప్రభుత్వం- ఎన్డీఏ పాలిత రాష్ట్రా ప్రభుత్వాలు అక్రమ కేసులు పెడుతున్నారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాదాసి శ్రీధర్ మండిపడ్డారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ సూచనలతో శనివారం పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ,ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేసి పెద్ద ఎత్తున మోడీ, బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై వాహనాలు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూబీహార్ రాష్ట్రంలోని దర్భంగాలో అంబేద్కర్ యూనివర్సిటీలో దళిత విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు కార్యక్రమానికి వెళ్తున్న పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారిని పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోవడంతో అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.రాహుల్ గాంధీ ఒత్తిడితోనే దేశంలో కులగనన జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.వెంటనే కేసులను ఎత్తివేసి ప్రజా నాయకుడు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి,దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సుధాకర్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రవణ్,గీసుకొండ మండలం కొక్కొరకొండ కిరణ్, ఉపాధ్యక్షులు జంగిలి వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు మంద ప్రవీణ్,రతన్,సయ్యద్ కరీం,అర్షం మురళీ,మాదాసి రాజు, విజయకుమార్,శ్రీశైలం,షేరిఫ్, నేమ్రాత్,పోలేపాక ప్రశాంత్,సతీష్, గోల్కొండ సందీప్, నల్ల శ్రీధర్,గద్దం వెంకటేష్ క్రాంతి యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బోధన్ ఎంఐఎం నూతన అధ్యక్షుడిని సన్మానించిన గులాం అహ్మద్...

**కరీంనగర్, మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** నిజామాబాద్ జిల్లా బోధన్ ఎంఐఎం పార్టీ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన మహమ్మద్ ఇలియాస్ ను, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆయన నివాసంలో కలిసి ఆత్మీయంగా పూలమాలలు శాలువాలతో సన్మానించారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే వారికి తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ వద్ద ఎప్పుడు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ నిర్మాణం కోసం బలోపేతం కోసం కలిసికట్టుగా పనిచేసినప్పుడే అధిష్టానం వద్ద మెరుగైన ఫలితాలతో గుర్తింపు ఉంటుందన్నారు. వ్యక్తుల కోసం కాకుండా కేవలం పార్టీ బలోపేతం కోసమే అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాలని సలహా ఇచ్చారు. తొలిసారి తన నివాసానికి వచ్చిన కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ ను సైతం బోధన్ ఎంఐఎం నూతన అధ్యక్షుడు ఇలియాస్ పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎంఐఎం పార్టీ మాజీ కౌన్సిలర్ సమీర్ నాయకులు హసన్, సాజిద్, కరీంనగర్ ఎంఐఎం నాయకులు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, మహమ్మద్ ఫసియుద్దీన్ ఖలీద్ ఉన్నారు.

# పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ నూతన కార్యవర్గ ఏర్పాటు

**- అధ్యక్షుడిగా అరుణ ఫర్టిలైజర్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు**



**పరకాల,మే17(పీసీడబ్ల్యూ న్యూస్) :** పరకాల ఎరువులు పురుగుమందులు,విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్ లో శుక్రవారం రోజున సాయంత్రం 8 గంటలకి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ జిల్లా అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ prop గందె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ prop శివాజీని కోశాధికారిగా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నా మీద నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేసిన నాగూర్ల వెంకటేశ్వర్లుకి ఎల్లవేళలా రుణపడి ఉంట్టు తను నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను శిరసా వహిస్తూ వరంగల్ జిల్లా మరియు పరకాల పట్టణ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నాతోటి వ్యాపారస్తులకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలయ జేయడం జరిగినది. జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జరిగినది. పరకాల పాత కార్యవర్గంకి కృతతలు తెలియజేయడం జరిగినది.

# 19న శ్రీవారి ఆర్జితసేవా ఆన్‌లైన్ టికెట్ల ఆగస్టు నెల కోటా విడుదల

**తిరుమల,మే17(పీసీడబ్ల్యూ న్యూస్) :** 



తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఆగస్టు నెల కోటాను మే 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం మే 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఈ టికెట్లు పొందిన వారు మే 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయని తెలిపారు.

# రైల్వే హమాలీల సమస్యలు పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే జిఎంకు కొలగని శ్రీనివాస్ వినతి...





**కరీంనగర్,మే17(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అమృత భారత స్టేషన్లో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ లో 26 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి , రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తయిన సందర్భంగా, ఈనెల 22వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా న్యూఢిల్లీ నుండి రైల్వే స్టేషన్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం రోజున కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపిమాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా రైల్వే హమాలి కార్మిక సంఘం సభ్యుల సమస్యలను జిఎం దృష్టికి కోలగని శ్రీనివాస్ తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని, ఈనెల 22న ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించే అమృత్ భారత రైల్వే స్టేషన్ లలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. రైల్వే జీఎం దృష్టికి తీసుకు వెళ్లిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, పరిష్కరించడానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కోలగని శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కోసం చొరవ తీసుకొని, రెండు కోట్ల నిధులు మంజూరు చేయించి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినందుకు, 35 ఏళ్లుగా పరిష్కారం కానీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి తీగలగుట్టపల్లి డివిజన్ పక్షాన, చంద్రపూర్ కాలనీ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# అర్హులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం...

**• సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...**



**కరీంనగర్,మే17(పీసీడబ్ల్యూ న్యూస్) :** వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడ్డవారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్



కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన వారిలో మాచర్ల పద్మ,బాకారపు మాలతీ, చందా రేణుక,జయసుధ, జుబేదా బేగం,శామీన్ బేగం, తప్పట్ల నరేష్, వూకంటి ఆనంద్ రెడ్డి,గొడుగు మల్లయ్య తదితరులు ఉన్నారు. గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్,షెహన్షా,లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి, అనిల్, జూపాక సుదర్శన్,రాజకుమార్, మీరజ్,మాసూమ్ ఖాన్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 19 జూనియర్స్ బాలబాలికల సెలెక్షన్స్ ట్రైల్స్ నిర్వహణ...

**• ఇట్టి ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, ఎస్ ఎస్ సి మెమో, ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకొనిరావాలి...**




**కరీంనగర్ జిల్లా, మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తేదీ 22.05.2025 గురువారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ కొత్తపల్లి లో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 19, ఇయర్స్ జూనియర్స్ బాలబాలికల సెలెక్షన్స్ ట్రైల్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ మరియు ఎస్ ఎస్ సి మెమో, ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకొని సాయంత్రం 3గంటలకు సంయుక్త కార్యదర్శి ఎన్. ప్రభాకర్, పి.ఇ.టి, శ్రీధర్ లకు రిపోర్ట్ చేయాగలరని, ఈ పోటీలలో ఎంపికైనా క్రీడాకారులు ఈనెల 28 నుండి 30 వరకు నల్గొండ జిల్లా నక్రేకల్ లో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలలో పాల్గొనడం జరరుగుతుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్ రావు మరియు బాసరవేణి లక్ష్మణ్ తెలిపారు. ఈ క్రింది మొబైల్ ఫోన్ నంబర్లకు 9441925807, 8978995730 సంప్రదించగలరన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి సన్నాహాలు : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...



**మానకొండూర్ మే17(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడుతగా మండలానికో గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వగా, ఆయా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పైలట్ గ్రామాలుగా మానకొండూర్ మండలం లో ముంజంపల్లి, శంకరపట్నం మండలంలో ఇప్పలపల్లి, తిమ్మాపూర్ మండలంలో కొత్తపల్లి, గన్నేరువరం మండలంలో గుండ్లపల్లి, బెజ్జంకి మండలంలో వీరాపూర్,ఇల్లంతకుంట మండలంలో సిరికొండ గ్రామాలు ఎంపికైనట్టు ఆయన వివరించారు. కాగా, పైలట్ గ్రామం మినహా మిగితా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు చర్యలు వేగవంతం చేశామని, త్వరలోనే తేదీ ఖరారు చేసి ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మే17(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యే కుటుంబానికి పరామర్శ .ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో.. లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి.. ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అనంతరం రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం తొలి ఎమ్మెల్యేగా పనిచేయడంతో పాటు హైదరాబాద్ రాజకీయాల్లో తనదైన పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి రాజిరెడ్డి అని కొనియాడారు. ఆయన మరణం ఉప్పల్ ప్రజలకు తీరని లోటని ఆయన అన్నారు.20 లక్షల రూపాయల విలువగల మంచినీటి పైపులైను శంకుస్థాపన.సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల అపార్ట్మెంట్ వాసుల కోసం 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న రక్షిత మంచినీటి పైపులైను పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాలనీ అధ్యక్షులు అమరేందర్, ప్రధాన కార్యదర్శి మాణిక్ రెడ్డి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం సిబిల్ స్కోర్ నిర్ణయాన్ని వెంటనే ఎత్తి వెయ్యాలి

**• బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష**

**• కాంగ్రెస్ పార్టీ కి రానున్న ఎన్నికల్లో సిబిల్ స్కోర్ ఉన్నవాళ్లే ఓటు వేయాలి,లేదంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దు అని మ్యానిఫెస్టోలో చేర్చాలని రాష్ట్ర యువత, విద్యార్థుల డిమాండ్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే17(పీసీడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి పట్టణంలో విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష మాట్లాడుతూ రాజీవ్ వికాసం పథకం రేషన్ కార్డు కలిగి ఉండి నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కొన్ని లక్షల మంది ఎన్నో ఆశలతో రాజీవ్ వికాసం అప్లై చేసుకున్నారు, ఈ మధ్యకాలంలో సిబిల్ స్కోర్ ఉంటేనే లోన్ ఇస్తామని అనడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని పేద ప్రజలను అర్థం చేసుకోవాలి, సిబిల్ స్కోర్ నిర్ణయాన్ని వెంటనే ఎత్తివేయాలి, రాజీవ్ యువవికాసం పథకం అప్లై చేసుకున్న ప్రజలు పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేసి అర్హులైన వాళ్ళందరికీ లబ్ధిదారులను ఎంపిక చేయాలని విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం యువసేన సభ్యులు బీసీ, ఎస్సీ ఎస్టి, మైనారిటీ,సంఘాల నాయకులు, ప్రదీప్ గౌడ్ ,శ్రీవర్ధన గౌడ్,, బాబన్, కాసిని మనీ ,చింటూ,నాని రోహిత్,తదితరులు పాల్గొన్నారు.



# శిశు మందిర్‌లో సీబీఎస్ఈ అమలు భేష్

● నూతన భవన నిర్మాణ పనులు పురోగతి అభినందనీయం ● పూర్వ విద్యార్థులూ, దాతలారా శిశు మందిర్ కు సహకరించండి ● కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ● కరీంనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ను సందర్శించిన కేంద్ర మంత్రి ● నూతన భవన నిర్మాణ పనుల పురోగతిపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన బండి సంజయ్







**కరీంనగర్,మే17 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడంపట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని చెప్పారు. ఈరోజు ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి CBSE ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. "శిశుమందిరాలు సమాజ పరిరక్షణలో, మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేను ఈ స్థాయిలో ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశుమందిర్ విద్యే పునాదిగా నిలిచింది. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను," అని తెలిపారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ (బిల్డర్), ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీఏ నిరంజనాచారి, పులాల శ్యామ్, మూల ప్రభాకర్ రెడ్డి ఆచార్యుల బృందం ఈ కార్యక్రమానికి హాజరై విలువైన సూచ నలుచేశారని పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.

# సమస్యలపై సిపిఐ (ఎం) సమరం

● ఖమ్మం కార్పొరేషన్ దిగ్బందం ● భారీగా హాజరైన ప్రజలు - వేలాది దరఖాస్తుల సమర్పణ ● సమస్యలు పరిష్కరించేంతవరకు భవిష్యత్తులో పోరాటాలు : పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, వై విక్రమ్

● సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్





**ఖమ్మం, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** సిపిఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట శనివారం చేపట్టిన ధర్నాతో కమ్యూనిష్టు నాయకులు, కార్యకర్తలు వేలాదిగా కధంతొక్కారు. సమస్యలు పరిష్కరించాలని ఎర్ర జెండాలు, ఫ్లకార్డులతో కార్పొరేషన్ కార్యాలయాన్ని దిగ్బందించారు. మొత్తం 26 కు పైగా సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన ఈ ధర్నాలో ప్రధానంగా అర్హులకు ఇండ్ల స్థలాలు, రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో సవరింపు, కొత్త పింఛన్లు, మహాలక్ష్మి పథకం, మున్నేరు ఆర్సీసీ వాల్ నిర్మాణం, నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లింపు, అంతర్గత రోడ్ల నిర్మాణం, రోడ్ల వెడల్పు, డ్రెయినేజీల నిర్మాణం, డంపింగ్ యార్డ్ తరలింపు, ఆరు గ్యారెంటీలు అమలు చేయాలనే పలు డిమాండ్లను అధికారుల ముందుంచారు. దాదాపు మూడు గంటల పాటు ఈ ధర్నా కొనసాగింది. చివరకు నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లాఖాన్ వచ్చి దరఖాస్తులు తీసుకోవటంతో పాటు సీపీఐ (ఎం) చేసిన సర్వేలో వెలుగు చూసిన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం వ్యాఖ్యానించింది. **పోరాటాలతోనే సమస్యల పరిష్కారం: పోతినేని సుదర్శన్** దరఖాస్తులు పెట్టడంతోనే ప్రభుత్వం కదలదని, పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో 10 ఏళ్లు సాగదీసిందని... ప్రస్తుత కాంగ్రెస్ అదే ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. అగ్రహారం, దానవాయిగూడెం, శివాయిగూడెం దాకా సీపీఐ (ఎం) పోరాట ఫలితంగా కాలనీలు ఏర్పాటు అయ్యాయని గుర్తు చేశారు. **ఆరు గ్యారంటీలు అమలు చేయాలి : నున్నా నాగేశ్వరరావు** ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం... 500 రోజులైనా ఆచరణలో విఫలమైందన్నారు. కోసినా డబ్బులు లేవని ముఖ్యమంత్రి, ప్రభుత్వం చేతులెత్తటం అవమానకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు తుమ్మా విష్ణువర్ధన్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీర్, ఖమ్మం నగర కార్పొరేటర్లు ఎర్ర గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

# గతి ఎన్నికల్లో హామీ ఇచ్చాం.. నేడు అమలు చేశాం

● పటాన్చెరు విద్యార్థులకు సువర్ణ అవకాశం

● ఈ విద్యా సంవత్సరం నుండే పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు

● పారిశ్రామికవాడకు అనుగుణంగా కోర్సులు..

● ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే17(పీసీడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాల భవనంలో 2025-2026విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు ప్రారంభించబోతున్నట్లు పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలిసి డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా నియోజకవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తూ గత ప్రభుత్వం జీరో జారీ చేసింది అని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూమితో పాటు అధ్యాపక పోస్టులు, కోర్సులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో తాత్కాలికంగా తరగతులు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగంలో 60 సీట్లు చొప్పున 180 సీట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇప్పటికే పాలిటెక్నిక్ కళాశాలకు. AICTE గుర్తింపుతో పాటు SBTET అఫ్లియేషన్ రావడం జరిగిందని తెలిపారు. 35 రెగ్యులర్ పోస్టులు.. 52 ఔట్సోర్సింగ్ పోస్టులు మంజూరయ్యాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలో చదివిన విద్యార్థులకు స్థానిక పారిశ్రామిక వాడలోని జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమల్లో ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు మెండుగా లభిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ.ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల నాగరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యామాన్ పల్లి అంగన్వాడి సెంటర్లో పాఠశాల సంసిద్ధత మేళ



**మహాముత్తారం,మే17 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహాముత్తారం మండలంలోని యామనపల్లి అంగన్వాడి కేంద్రంలో ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళ నిర్వహించారు. పిల్లల అభివృద్ధి గురించి తల్లుల ముందే పిల్లలతో ఆక్టివిటీస్ చేయిస్తూ చూపించారు. దీని ద్వారా పిల్లలకు ఆటపాటలు, విద్య నేర్పించవచ్చని అన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం పట్ల మంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ ఎన్జీవో కోఆర్డినేటర్ జి. సమ్మయ్య, అంగన్వాడీలు కుమ్మరి భాగ్య, రత్నం భద్రమ్మ, జాడి రాజేశ్వరి, ఆయాలు, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



**మంథని, మే17 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలం కేంద్రంలో పటేల్ ఐ కేర్ మంథని సహకారంతో పటేల్ ఐ కేర్ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో గ్రామస్తులకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు, మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న, శ్రీ వైద్య ఫౌండేషన్, అలాగే మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్, సహాయ చారిటీ చైర్మన్ మెడగొని వెంకటేష్, మెడికవర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా పెట్టిన కేసును కొట్టేసిన నాంపల్లి కోర్టు



**మంథని: మే17 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 2017 లో పెద్దపెల్లి జిల్లా రాఘవపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రజలు, రైతుల పక్షాన పరిహారం కోసం పోరాడిన సందర్భంగా అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా బసంత్ నగర్ పోలీసు స్టేషన్ లో పెట్టిన అక్రమ కేసులో విచారణలో భాగంగా శనివారం రోజున నాంపల్లి కోర్టులో విచారణ జరిపిన అనంతరం కేసును కొట్టివేయడం జరిగింది.అనంతరం రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ తీర్పుతో రాజ్యాంగ,న్యాయ వ్యవస్థలపై నమ్మకం బలపడిందని మంత్రి చెప్పారు. అప్పట్లో అన్నదాతలకు మద్దతుగా నిరసన చేసినందుకు 12 మందిపై అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తుందన్నారు.నాంపల్లి కోర్టులో ప్రభుత్వ సలహాదారు హర్కల వేణుగోపాల్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,టి జి ఇఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచె, పట్టణ అధ్యక్షుడు పోలు శివ,సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: గద్వాల అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు



**గద్వాల మే17 (పీసీడబ్ల్యూ న్యూస్):**ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని గద్వాల అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం ఆయన ఛాంబర్లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 22 నుంచి 29 వరకు రెండు సెషన్లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9:00 నుంచి 12:00 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు 2వ సంవత్సరం పరీక్షలు ఉంటాయన్నారు

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : గద్వాల కలెక్టర్ సంతోష్



**గద్వాల మే17 (పీసీడబ్ల్యూ న్యూస్):** సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని గద్వాల కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 5 రోజుల జిల్లాస్థాయి సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం 2025లో పాల్గొన్నారు. ఉపాధ్యా యులు నిత్య విద్యార్థిగా తమను తాము అభివృద్ధి చేసుకుంటూ భోధన చేస్తేనే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందన్నారు

## గద్వాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 17న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ




**గద్వాల మే17 (పీసీడబ్ల్యూ న్యూస్):** గద్వాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 17న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో కేఎల్ గ్రూప్ వారి ఎస్ కే సేఫ్టీ వింగ్ వారు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. పదోతరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ పాసైన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 91105 23925 ఫోన్నంబర్లో సంప్రదించాలని సూచించారు.

## పెద్దకర్మలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మహా ముత్తారం, మే17 (పీసీడబ్ల్యూ న్యూస్):**మండలం బోర్ల గూడెం లో ఈరోజు మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, మహా ముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామానికి చెందిన కోడారి పోసక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈరోజు వారి దినకర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి మండల మహిళా అధ్యక్షురాలు ధరం సోత్ సుజాత, బి సి సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, నాయకులు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్, విన్నపురెడ్డి సాంబశివారెడ్డి, పర్న వేణి సమ్మయ్య అంతటిరవి, సంపత్,గుండాల మహేందర్, పులియాల సంజీవ్, పాల్గొన్నారు.



# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

- గత పదేళ్ల పాలనలో బీ ఆర్ఎస్ సర్కార్ చేసింది శూన్యం..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర మంత్రి తుమ్మల, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు





**కొత్తగూడెం, మే 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం కొత్తగూడెంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో శ్రీనివాస కాలనీ, పాండురంగా పురం ప్రాంతాలకు సంబంధించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పాల్వంచ మండలం యానంబైల్ వద్ద రాజాపురం- ఉలవనూరు గ్రామాల మధ్య కిన్నెరసాని నదిపై హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించారు. పాల్వంచ మండలం సోములగూడెం కొత్త బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు.ప్రసంగాల్లోని ప్రధాన అంశాలు ఇలా.. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత.. రెండో పెద్ద పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం ను మరింత అభివృద్ధి చేసుకుందాం సింగరేణి, కేటీపీఎస్, అనేక ప్రతిష్టాత్మక పరిశ్రమలు, దక్షిణ అయోధ్య క్షేత్రం భద్రా చలం పుణ్యక్షేత్రం ఉన్న.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విమానాశ్రయం తీసుకొచ్చేందుకు విశేష కృషి చేస్తాం...తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదుపదేళ్లు ప్రజలు అధికారం ఇస్తే ఫామ్ హౌస్ లో పడుకొని, ప్రజల సొమ్ము దుబారా చేసి ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ఎదుగుదల చూడలేక అడ్డగోలుగా మాట్లాడే బీఆర్ఎస్ వారికి..అభివృద్ధి తోనే సమాధానం చెబుతాంగిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జల వికాసాన్ని ప్రారంభిస్తున్నాం.. గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా ఈ పథకం కోసం రూ. 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నాంఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశాముప్రాజెక్టుల నుంచి సాగునీటి కాలువలకు భూ సేకరణ చేస్తాం.. కాలువలు లేకుండా ప్రాజెక్టులు కట్టినా వృధా..రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతోందిగోదావరి నదిపై నావిగేషన్ కు అధ్యయనం చేయిస్తాం


# ఝాన్సీ రాజేందర్ రెడ్డిల పేరు నిలబెట్టిన డిఎం పద్మావతి

- తొర్రూర్ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు
- కరెంటు పోతే అంధకారంలో తొరూర్ ఆర్టీసీ బస్టాండ్
- వంద రూపాయలకు ఒక ఎమర్జెన్సీ బల్బులు నాలుగు ఏర్పాటు చేయాలంటున్న మహిళా ప్రయాణికులు










**తొర్రూరు ప్రతినిధి, మే 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో తరచూ దొంగతనాలు జరుగుతున్న విషయం అందరికీ విషయమే. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఝాన్సీ రాజేందర్ రెడ్డి, డాక్టర్ రాజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బస్టాండ్ ఆవరణలో సీసీ కెమెరాలు, తాగునీటి సమస్యల కొరకు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతికి. ప్రయాణికులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించేందుకు ముందుగా మినీ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అనంతరం తొరూర్ బస్టాండ్ లో శనివారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బస్టాండ్ ఆవరణలో డి ఎం పద్మావతి ఆధ్వర్యంలో వారికి సహకరించిన స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రయాణికులు ఝాన్సీ.వీరికే కాకుండా లక్ష రూపాయలు విరాళాన్ని అందజేసిన ఝాన్సీ రాజేందర్రెడ్డి ల మేలు ఎన్నటికీ మర్చిపోలేనిదని కొనియాడారు. డ్రైవర్ కండక్టర్లతోపాటు సిబ్బంది కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ దొంగతనాల వలన పోలీసులు కూడా ఎంతో ఇబ్బంది పడుతూ ప్రయాణికులు పోగొట్టుకున్న సొమ్ము కొరకు వారు శ్రమించి దొంగలను పట్టుకుంటూ వారి సొమ్మును పోలీసుల ద్వారా ప్రయాణికులకు అందిస్తున్నారు. గతంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో పోలీసులకు కూడా శ్రమభారం పెరిగేది. ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వలన దొంగలను త్వరగా పట్టుకునే అవకాశం కలిగిందని అంటున్నారు ప్రయాణికులు. సీసీ కెమెరాల ఏర్పాటుపై బస్టాండ్ లోని ప్రయాణికులను పీసీడబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర స్వామి పలకరించగా వారి మనసులోని బాధను వెల్లడించారు. ఇది కాకుండా మహిళా ప్రయాణికులు కొందరు రాత్రి సమయంలో కరెంటు పోతే పూర్తి అంధకారంలో బస్టాండ్ ఉంటుందని ఆ సమయంలో ఏం జరుగుతుందో అని కరెంటు వచ్చేవరకు బిక్కుబిక్కుమంటూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ విషయాన్ని గమనించి వంద రూపాయలకు ఒకటి దొరికే ఎమర్జెన్సీ బల్బులను నాలుగు వీటిని ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు కొంత మేలు జరుగుతుందని వారి మనసులోని భావాన్ని వ్యక్తం చేశారు. కరెంటు పోయిన సమయంలో బస్సు ఎక్కేందుకు వెళ్తుండగా ఏదైనా తగిలి కింద పడితే గాయాల పాలవుతున్నారని గతంలో ఈ విషయాన్ని ఎవరికీ చెప్పుకోలేక మాలో మేమే కుమిలిపోయామని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ఆలోచన చేసి ప్రయాణికుల కొరకు ఈ సౌకర్యాన్ని కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల దరఖాస్తుల వేరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి



- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, మే.17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారుల దరఖాస్తుల పురోగతిని త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జిల్లాలోని మండలాల వారిగా వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల దరఖాస్తుల వేరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారీతో కలిసి ఇందిరమ్మ ఇల్లు అధికారులు, ఎం. పి.డి.ఓ లు, మునిసిపల్ కమిషనర్ లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మానణానికి దరఖాస్తుల వేరిఫికేషన్ పురోగతిని మండలాల వారీగా సమీక్షిస్తూ, మండలాల నుండి ఎం.పి.డి.ఓ ల ద్వారా వచ్చిన దరఖాస్తులను వేరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఏదైనా మండలాల్లో పెండింగ్ దరఖాస్తులు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టితో త్వరగా పూర్తి చేసి హార్డ్ కాపీలను అందజేయాలని అన్నారు.సింగిల్ పర్సన్, ఒకే ఇంటి నెంబర్ గల లబ్ధిదారుల ధరఖాస్తులను ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఫీల్డ్ వేరిఫికేషన్ చేసి లబ్ధిదారులను, వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. 60 సంవత్సరాల పై బడిన లబ్ధిదారుల దరఖాస్తుల వేరిఫికేషన్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి లెవల్లో దరఖాస్తుల వేరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. మునిసిపల్ ప్రాంతాల్లో ఇందిరమ్మ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పకడ్బందీగా దరఖాస్తులను వేరిఫికేషన్ చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, వివిధ మండలాల ఎం.పి.డి.ఓ లు, తదితరులు పాల్గొన్నారు.





# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్, మే.17 (పిసిడబ్ల్యూ న్యూస్):** శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పై కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారీ తో కలిసి రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంక్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని అన్నారు. మండల స్థాయిలో పరిశీలించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత బ్యాంకులకు తదుపరి చర్య నిమిత్తం పంపాలని తెలిపారు. అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో బ్యాంకర్లు, ఎంపీడీవోలతో పరిశీలన జరపాలని అన్నారు. పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి జాబితాను అందించాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ లు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బహిరంగ లేఖ



- మారోజు వీరన్న స్వగ్రామం కరివిరాల కొత్తగూడెం వాసులకు,వీరన్న మిత్రులకు, విప్లవ అభిమానులకు,మిత్రులకు ఉద్యమ వందనాలు
- మారోజు వీరన్నను చంపిన హంతకులు ఎవరు?
- నాపైనే ఎందుకు ఆరోపణలు, అవమానాలు?

హైదరాబాద్ మే17 (పీ సీ డబ్ల్యూ న్యూస్) ప్రతినిధి: నిన్న కర్విరాల జరిగిన వీరన్న వర్ధంతి కార్యక్రమంలో నా పై తీవ్ర ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి కొన్ని విషయాలు మీముందు వుంచుతున్నాను. నా పేరు బత్తుల సిద్దేశ్వర్ , మారోజు వీరన్నతో నాకు 1989 లో పరిచయం. అప్పటికి సిరిసిల్ల లో పాలిటెక్నిక్ డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ చదువుతుంటిని. మండల్ ఉద్యమం తో వీరన్న అభిమానిని అయ్యాను. అప్పటి నుండి విప్లవోద్యమంలో పూర్తి కాలం కార్యకర్తగా మారాను. 1999 వీరన్న మరణం వరకు 10 సం,, తర్వాత 26 సం,, నేటి వరకు నేను వీరన్న ఆశయ సాధన కోసం శక్తి మేరకు పోరాడుతున్నాను. ఇప్పుడు నా వయసు 54 సంవత్సరాలు దాటింది. వీరన్నతో పది సంవత్సరాల సహచర్యంలో ఉద్యమకారుడుగా రూపుదిద్దుకున్న వ్యక్తిత్వం నాది. వీరన్న బ్రతికి ఉన్నప్పుడు మీ గ్రామానికి అనేకసార్లు వచ్చాను. వీరన్న చనిపోయాక కూడా వీరన్న వాళ్ళ అమ్మను చూడడానికి వచ్చాను. అమ్మ చనిపోయినప్పుడు, దిన కర్మ కు కూడా వచ్చాను. వీరన్న వాళ్ల అన్న పాండన్న మా ఇంటికి వచ్చిండు. నా జీవితం చూసిండు. మారోజు వెంకన్నతో మంచి అనుబంధం ఉంది. పోయినసారి 2024 మే 16 న వీరన్న వర్ధంతికి వచ్చినప్పుడు మారోజు సృజన భోజనం పెట్టింది. వర్ధంతిలో నేను వక్త గా మాట్లాడాను. 2024 మార్చ్ లో బీసీ చట్టసభల్లో వాటా కోసం అమరవీరుల స్థలాలను కలుపుకొని చేసిన పాదయాత్రలో భాగంగా ఆ గ్రామానికి వచ్చినప్పుడు వీరన్న వాళ్ళ అన్న ఇంటిలోనే భోజనం చేసినం. ఒకసారి నేను ఆ గ్రామానికి వచ్చినప్పుడు మట్టపల్లి లింగయ్య నాకు ఎదురై... వీరన్నను చంపిన నువ్వు, మా గ్రామానికి ఎందుకు వచ్చినవని గొడవ పడ్డాడు. నేను అతడి చేతిలో ఒక పెద్ద బండరాయి పెట్టి నన్ను ఇన్ఫార్మర్ అని భావిస్తే నా తలను పగలగొట్టి చంపుమని వీరన్న ఆలోచనను కొనసాగించమని అతడి ముందు తలను వంచి నిలబడ్డాను. అతను రాయి కింద పడేసి బాధపడ్డాడు. చిత్రం ఏమిటంటే సత్యంతో పని లేకుండా నలుగురు ఏదంటే గది అనే స్థాయిలో ఉద్యమకారులు కూడా వున్నారు. బీసీ సమాజం వుంది. ఇట్లా బీసీ సమాజం ఉన్నంతకాలం బీసీ సమాజాన్ని ఎవరు బాగు చేయలేరని అర్థమౌతుంది. ఇది కేవలం నా వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు.వీరన్న ఆలోచనలో భాగంగా "మేమెంత మంది మాకంత వాటా సాధన" కోసం నా శక్తి మేరకు సాధ్యమైన పోరాట రూపాలలో కృషి చేస్తూ వస్తున్నాను. కుల జనగణన కోసం సైకిల్ యాత్రలు, పాదయాత్రలు, రెండు సార్లు ఆమరణ దీక్ష లు చేశాను. గత 11 సంవత్సరాలు నుండి బీపీ, షుగర్ సమస్యలు ఉన్నా తెగించి హైదరాబాద్లో 12 రోజులు, డిల్లీలో 22 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేశాను. అనారోగ్య సమస్యలతో ఎప్పుడు ఏం తెలియదు. ఆ రకంగా ఇది నా మరణ వాంగ్మూలంగా కూడా భావించవచ్చు. దీంట్లో ఏమైనా తప్పులు ఉంటే మీరు ఎప్పుడు పిలిస్తే అప్పుడు మీ గ్రామానికి నేను రావడానికి సిద్ధం. మట్టపల్లి లింగయ్య ఒక్కడు ధైర్యం చేయలేకపోతే, మీ ఊరు ఊరంతా, వీరన్న మిత్రులు సోదరులు అందరూ కలిసి నా మీద మనిషోక బండరాయి విసిరి చంపేయవచ్చు.వీరన్న లక్ష్యాన్ని నా లక్ష్యంగా మార్చుకొని జీవిస్తున్న నేను అతడితో చివరి రోజు వరకు కలిసి ఉన్నాను. అతడు కుల సంఘాల నిర్మాణం చేయడంతో నేను "మున్నూరు కాపు హక్కుల పోరాట సమితి" నిర్మాణం చేయాలని భావించాను. వీరన్న కు ప్రధాన అనుచరుడైన ఒక రెడ్డి వర్గం వ్యక్తి అవకాశవాద ధోరణుల వల్లను, తను కొరియర్ గా ఉండడానికి నిరాకరించినందువల్ల, వీరన్న నన్ను కొరియర్ గా ఎంచుకున్నాడు. అప్పటికే 10 సం,,గా విప్లవోద్యమంలో ఉన్న నేను కొరియర్ జీవితం ఎంత ప్రమాదకరమైనదో తెలుసు. దొరికితే వీరన్నతో పాటు నేను చనిపోవడం జరుగుతుంది., దానికి సిద్ధపడే విప్లవోద్యమం లోకి వచ్చిన వాడిని కనుక దాని గురించి బాధ లేదు. ఒకవేళ అనుకోకుండా బతికి బయటపడితే బదునాల పాలు కావడం తప్పదు. అప్పటికి విప్లవోద్యమంలో రెడ్డిలు వీర విప్లవకారులుగా గుర్తింపు పొందుతూ... బీసీలను ఎస్సీలను ఇన్ఫార్మర్ లు గా ముద్రలు వేసి చంపుతున్న కాలం నడుస్తుంది. ఒక మహోన్నత లక్ష్యం కోసం వీరన్న నిర్ణయాన్ని అంగీకరించాను. జీవితంలో ఏదైతే జరగకూడదని కోరుకుంటామో, అదే జరిగింది. 1999 మే 16న మారోజు వీరన్నను సీమాంధ్ర పాలక రాజ్యం, రెడ్డి వర్గం వీరన్నను హత్య చేయడం జరిగింది.వీరన్న మరణం నాటికి వయసు 37 సంవత్సరాలు, నా వయసు 29 సంవత్సరాలు, మేమెంచుకున్న లక్ష్యానికి, కఠినమైన మార్గానికి మా వయస్సు అనుభవాలు చాలా చిన్నవి. శత్రువు వేటను సరిగా అంచనా వేయలేకపోయినం. మా టెక్ జాగ్రతలు ఎంతో తక్కువ స్థాయిలో ఉన్నవి. కేశవరావు జాదవ్ సార్ లాంటి వాళ్ళు ఎంతోమంది శ్రేయోభిలాషులు, ఉద్యమ ప్రేమికులు చేసిన హెచ్చరికల్ని పట్టించుకోలేదు. ఎక్కువ మందిని కలవాలని కుల పోరాటాన్ని విస్తృతం చేయాలని ఆలోచన తప్ప మాకు మరో ఆలోచన లేదు. ఆదిలోనే హంసపాదు అన్నట్టు ప్రారంభంలోనే దెబ్బతిన్నం.వీరన్న ను కొల్పోయాక దిక్కు దేశ లేకుండా పోయింది. శత్రువు వేట తో ఏది సరిగా అర్థం కాని స్థితి. ఒకరి మీద ఒకరికి అనుమానాలు, ఈర్ష, అసూయ, ద్వేష అనేకమైన అవ లక్షణాలతో పాటు ఒకరి మీద ఒకరు బట్ట కాల్చుకొని మీదేసుకోవడం జరిగింది. ఆ విధంగా ఉద్యమం కనీస స్థాయికి దిగజారి పోతూ వచ్చింది. ఏం జరిగిందో తెలుకోవడానికి చాలాకాలం పట్టింది. ఈ లోగా అబద్ధం విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. వీరన్న ప్రధాన అనుచరుడుగా ఉన్న రెడ్డి వర్గం వ్యక్తి త్వరగా వీరన్న మరణానికి ఎవరో ఒకరిని బలి చేయకపోతే తనకు ఇబ్బంది అనుకున్నాడు. ఉద్యమేమో బహుజన ఉద్యమం, తానేమో రెడ్డి కనుక ఇన్ఫీరియారిటీకి గురయ్యాడు. తన భయం, అభద్రత నుండి వీరన్న సంఘటనకు త్వర త్వరగా ఎవడినో ఒకడిని బాద్యున్ని చేయాలని నిర్ణయించుకొని వీరమల్ల ప్రకాష్ పై ఇన్ఫార్మర్ అనే ముద్ర వేయడానికి సిద్ధమయ్యాడు. దీన్ని నేను వ్యతిరేకించాను. నా ఉద్దేశ్యంలో వీరమల్ల ప్రకాష్ గాని, మాతో ఉన్న ఈ రెడ్డి వ్యక్తి గాని వీరన్నకు ద్రోహం చేయాలని తలంపు, అవసరం, ధైర్యం లేవనేది నా ఆలోచన. ఎంక్వయిరీ జరుగుతుంది కదా తొందర ఎందుకని అని రెడ్డితో ఏకీభవించిక పోవడం వల్ల నా పైన కూడా బట్ట కాల్చి మీదేశాడు. అయినా జంకకుండా నిజం నిలకడ మీద తేలుతుందని నమ్మాను. ఉద్యమాన్ని నిలబెట్టుకోవడానికి వీరన్న ఆలోచన కోసం ప్రయత్నం, పోరాటం కొనసాగిస్తూనే వచ్చాను.తాత్కాలికంగానే కావచ్చు గాని నిజం అబద్ధం చేతిలో ఓడిపోయింది. నామీద ఆ రెడ్డి వర్గం వ్యక్తి చేసిన దుష్ప్రచారాన్ని నమ్మిన వీరన్న ప్రేమికులు జీవితాంతం ద్వేశిస్తూనే ఉంటారు. వారు ఏనాటికి నిజాన్ని తెలుసుకోలేకపోవచ్చు. ఆ రెడ్డి వర్గపు వ్యక్తి అభద్రత భావం ఉద్యమాన్ని తీవ్ర నష్టం చేసింది. తను కూడా సుదీర్ఘకాలం వీరన్న తో పాటు విప్లవద్యంలో ఉన్నవాడే. పేద రెడ్డి కూడాను. కులాంతర వివాహం కూడా చేసుకున్నాడు. అతడు కూడా ఇన్ఫార్మర్ అయ్యే తేల్చుకోలేని సందర్భంలో.... అతడు నామీద దుష్ప్రచారం చేయడం మొదలుపెట్టాడు. ప్రారంభంలో అతడి చర్యలను అనుమానించిన నేను తనే కావచ్చని కూడా అనుకున్నాను. ఒక పట్టాన సరయిన నిర్ధారణకు రాలేకపోయాను. పౌర హక్కులనేత బాలగోపాల్ ప్రభావం వల్ల సరైన నిర్ధారణ లేకుండా ఆరోపించడం సరికాదని నమ్మినవాడిని. ప్రస్తుతం నమ్ముతున్న వాడిని. అయితే మరి ఏం జరిగింది అనే సత్యాన్వేషన్లో భాగంగా సుదీర్ఘకాలం మౌనంగా వున్నాను. మౌనంగా వుండటాన్ని కూడా అపార్థం చేసుకుంది సమాజం. నిజానికి ఏం జరిగింది అనేది విచారణలో తేలిన అంశాలు వీటిని మీరు కూడా నిర్ధరించుకోగలరు. వీరన్న ప్రధాన అనుచరుడిగా ఉన్న రెడ్డి వర్గం వ్యక్తి యొక్క బావమరిది ఎస్ఐబిలో ఉండడం(బహుశా ఆ విషయం ఈ రెడ్డి వర్గం వ్యక్తికి నాటికి తెలిసి వుండక పోవచ్చు) , ఆయన వున్న ఎస్ఐబి టీం వీరన్న ను బూటక ఎన్ కౌంటర్ లో హత్య చేసిందని విచారణ తెలిసి వచ్చిన విషయం. ఎస్ఐబి లో ఉన్న వ్యక్తి బావ కదలికల మరియు ఇంటి మీద నిఘా పెట్టి మా ఆచూకీ కనిపెట్టడం జరిగింది. వారి లక్ష్యం వీరన్న కాబట్టి మేమిద్దరం విడిపోయేంతవరకు వేచి ఉండి విడిపోయాక వీరన్నను లిఫ్ట్ చేయడం జరిగింది. నా అంచనా ప్రకారం ఎస్పైబి పోలీసు తన రెడ్డి బావకు మేలు చేయడం కోసం నన్ను వదిలేసి వుండవచ్చు. వీరన్నతో పాటు నన్ను చంపేస్తే రెడ్డి బావ మీద కూడా ఇన్ ఫార్మర్ అనే ముద్రపడే అవకాశం ఉంటుంది. వీరన్నను హత్య చేశారు. నామీద ముద్రపడి పడేలా చేసి నన్ను రాజకీయ హత్య చేశారు. ఆ తర్వాత క్రమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నేను మిలిటెంట్ కార్యక్రమాలకు పూనుకున్నప్పుడు ఆ ఎస్ఐబి పోలీసు నన్ను చంపాలని వెతికాడు. కాని పట్టుకోలేక పోయాడు. నా దృఢ సంకల్పం, ప్రజలు కాపాడుకోవడంలో వారు ఓడిపోక తప్పలేదు. వీరన్న ఇన్ఫార్మార్ లేకుండా చిక్కుతాడ, అసలే సాధ్యం కాదు అనుకుంటే నేను చేయగలిగిందేమీ లేదు. గతంలో రెడ్డి వర్గం వ్యక్తిని అనుమానించాను. ఆ రెడ్డి వర్గం వ్యక్తి అని గాని, వీరమల్ల ప్రకాష్ అని గాని నిర్ధారణ జరిగి వుంటే వారిని లేకుండా చేసే వాడిని. నేను అప్పటికి సాయుదుడిగా వున్న వ్యక్తిని కాబట్టి. అయితే నా అనుభవం నుండి ఒక విషయం చెప్పదలుచుకున్నాను. ఏ వర్గంతో మనం పోరాడుతున్నామో ఆ వర్గంలో మంచివాడు మనతో వస్తానంటే మద్దతుగా ఉండమని చెప్పాలే గాని ప్రధాన అనుచరుడుగా పెట్టుకుంటే ఉద్యమానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఇక్కడ రుజువయ్యింది. ఇక నన్ను జీవితకాలం పాటు ద్వేషించే మిత్రులకు నేను నేను చేయదలుచుకున్న విజ్ఞప్తి ఏమిటంటే... ఒకరు కాకుంటే వందమంది, వందమంది కాకుంటే వెయ్యి మంది ఊరు ఊరంతా కలిసి, నన్ను రాళ్లతో కొట్టి చంపండి. కానీ వీరన్న ఆలోచనలు ముందుకు తీసుకుపొండి. ఇంతకంటే నేను నేను చెప్పగలిగేది కోరుకునేది ఏమీ లేదు.

– ఉద్యమాభి వందనాలతో...బత్తుల సిద్దేశ్వర్ బీసీ ఆజాది

# అన్నారం దర్గా షరీఫ్‌లో భక్తుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు?.

- ఆరోపణలు చేస్తున్న బండ నాగారం దర్గా నిర్వాహకులు అన్వర్ పాషా

**తొర్రూరు ప్రతినిధి, మే 17(పీసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ దర్గాకు భారతదేశంలోని ఎంతో మంచి పేరు ఉన్నది. ప్రతి సంవత్సరం జరిపే ఉర్సు ఉత్సవాలు తిలకించేందుకు వారి మత గురువులే కాకుండా హిందువులు కూడా ఉత్సవంలో పాల్గొని వారి మొక్కలను చెల్లించుకుంటారు. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా మానసికంగా బాధపడే భక్తులు అన్నారం షరీఫ్ దర్గాకు చేరుకుని వారి బాధలను విన్నవిస్తూ వారి మొక్కలను చెల్లింపజేసి వారికున్న మొక్కలను మూడుపులుగా చెల్లించి వెళుతుంటారు. ఇంత మంచి పేరున్న అన్నారం షరీఫ్ దర్గాలో ఒక ఇద్దరు వలన దర్గా లో ఉన్న మంచి పేరును చెడగొట్టడం సరికాదని కొందరు భక్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు?. అన్నారం షరీఫ్ దర్గాలో మొక్కలు చెల్లించుకునేందుకు వచ్చిన భక్తుల వద్ద వెయ్యి రూపాయల నుండి వారికి తోచిన రీతిలో డబ్బులు వసూలు చేయడమే కాకుండా రసీదులు కూడా ఇవ్వటం లేదని ఇదేమిటని ప్రశ్నించిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని దర్గాలో పేదవారికి అన్నదానం చేసేవారిని నుండి కూడా డబ్బులు వసూలు చేయడం సమంజసం కాదని జనగాం జిల్లా బండ నాగారంలోని యాకోబు షావలి బాబా దర్గా నిర్వాహకులు అన్వర్ భాష ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా దర్గా కూడా ప్రతి నెల అన్నదాన కార్యక్రమాన్ని పేదలకు పంచేందుకు ఎంతోమంది భక్తులు వస్తుంటారు కానీ వారి వద్ద నుండి మేము ఏమి కూడా ఆశించమని అన్నారు. అన్నారం షరీఫ్ దర్గాను నిర్వహించే వారు ఇలాంటి వారిని దర్గాలో నియమించకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకుల పైనే ఉంటుందని అన్నారు. గతంలో కూడా మేము నాలుగుసార్లు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు కూడా డబ్బులు వసూలు చేశారని మరో దర్గాకు యజమాని అయిన మా దగ్గర కూడా ఇలా వసూలు చేయడం సరైంది కాదని వారి మనసులోని బాధను వెళ్ళబుచ్చారు. దర్గాలో డబ్బులు వసూలు చేస్తున్నవారు ( ఫిరోజ్ షా, ముంతాజ్) లు అని వారి పేర్లను వెల్లడించారు. వీరి వల్ల అన్నారం షరీఫ్ దర్గా పేరు చెడిపోతుందని దర్గాకు ఆదాయం రసీదు వల్ల వస్తుందని అలా కాకుండా వీరి స్వార్థ ప్రయోజనాల కొరకు రసీదు లేకుండా అక్రమంగా భక్తుల వద్ద వసూలు చేయడం సరైంది కాదని అన్వర్ పా షా పేర్కొన్నారు.



# బంగారు పతకం సాధించిన కరాటే విద్యార్థినికి సత్కారం

**మంథని:17(పీసిడబ్ల్యూ న్యూస్):** మలేషియాలోని కరాటే పోటీల లో బంగారు పతకం సాధించిన మెట్టు హాసినిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.శనివారం మంథని పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు గోటికారి కిషన్ జి ఆధ్వర్యంలో ఇటీవలే బంగారు పతకం సాధించిన మెట్టు హాసిని శిక్షకులు కావేటి సమ్మయ్యలను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండారి ప్రసాద్, మంథని సురేష్, గుండ రాజు, అజీమ్ ఖాన్, మంథని శ్రీనివాస్, చంద్రు రాయమల్లు, ఊదరి లక్ష్మయ్య, అక్కపాక సదయ్య, కొండ మహేందర్, వంగల తిరుమలేష్ పాల్గొన్నారు..




# డిఆర్ఆర్ ట్రస్ట్ సేవలు మరువలేనివి: ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ అరుణ్

**నర్సంపేట,మే 17, (పీసీడబ్ల్యూ న్యూస్):** డి ఆర్ ఆర్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు, సేవలు మరువలేనివి అని ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ గుడా అరుణ్ కుమార్ అన్నారు. శనివారం దాసరి సాంబ రెడ్డి బిఏ స్మారకార్థం దాసరి రాజిరెడ్డి డి ఆర్ ఆర్ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ దాసరపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నర్సంపేట మండల ఎంపీడీవో శ్రీనివాస్, నర్సంపేట రూరల్ ఎస్ఐ గూడా అరుణ్, డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రం మరియు దాసరి సాంబ రెడ్డి బిఏ తృతీయ వర్ధంతి సందర్భంగా నర్సంపేట జిల్లా ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరం చలివేంద్ర ఏర్పాట్లు పేదవారికి దుప్పట్ల పంపిణీ, రోగులకు పండ్ల పంపిణీ చేస్తున్నారని వారి సేవలు మరువలేనివి అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో మరెన్నో సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాసరి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మేకల రాజేందర్ యాదవ్, గోపు వేణు, కొక్కరకొండ శ్రీకాంత్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, గాదం అన్వేష్ యాదవ్, అమ్మ హరీష్, పోతరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**● నిర్వహణ విధానాల పై జిల్లా అధికారులతో సమావేశం ● ఆదివారం కూడా పరీక్ష నిర్వహించే అవకాశం ● అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి ● ఒకరోజు ముందే పరీక్షా కేంద్రం చిరునామా తెలుసుకొని ఉండాలి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మే 17(పీసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 22 తేదీ నుండి 28 వరకు జరగనున్న ఇంటర్. సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరెట్ లోని మినీ సమావేశ మందిరం లో ఇంటర్ మీడియట్ అధికారులు ,పోలీస్ శాఖ ,రెవెన్యూ శాఖ , వైద్య శాఖ,పోస్టల్ శాఖ,ఇతర సంబంది త శాఖల అధికారులతో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా మండలాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలు పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 28 పరీక్షా కె%శీ%ద్రా లు యెర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కెంద్రా లలో పరీక్ష నిర్వహణ కు తగిన యెర్పాట్లు చేయాలని ఆదేశించారు.పరీక్షలో జంబ్లింగ్ సిస్టం ఉండడంవల్ల పరీక్ష కేంద్రాలను విద్యార్థులు ముందే తెలుసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రానికి అరగంట ముందే రావాలన్నారు.ఒకరోజు ముందే పరీక్షా కేంద్రం చిరునామా తెలుసుకొని ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆదివారం కూడా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలి అన్నారు.పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల మొబైల్ ఫోన్లో భద్రపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులతో నూ, సంబంధిత జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్లకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదన్నారు. చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ వినియోగించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మహిళా విద్యార్థులను తనిఖీ చేయడానికి ప్రత్యేక ఎంట్రీ ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాలు నీడలో పరీక్షలు నిర్వహించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలకు,విద్యుత్, సానిటేషన్ ఇతర మౌలిక వస్తువులు కల్పించాలన్నారు.పరీక్షా కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారుఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు జరిగేలా ఇంటర్మీడియట్ విద్యాధికారులు, ఆయా మండల తహసిల్దారులు ఇతర సంబండిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.విద్యార్థులకు సమస్యలు ఎదుర్కాకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఐ ఇ ఒ గోవింద రావు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏసీపీని కలిసిన ఎన్హెచ్ఆర్సి (ఎన్జీవో) కమిటీ సభ్యులు

**- వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్**

**నర్సంపేట, మే (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేటకు నూతనంగా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) రవీందర్ రెడ్డి ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) కమిటీ సభ్యులు జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ల ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ శనివారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా యువత విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి మత్తుకు బానిసలు అవుతు ఎక్కడపడితే అక్కడ ఘర్షణలకు పాల్పడుతూ నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి అరికట్టడంలో మీ పోలీసు అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా గుట్కా, తంబాకు లాంటివి నియోజకవర్గం ఇష్టానుసారంగా విక్రయించడం జరుగుతుందని




వాటిని అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.దీంతోపాటు ఇష్టానుసారంగా వ్యవహరించే భూ దందా దారులను, రౌడీ షీటర్ల పట్ల కూడా దృష్టి సారించాలని అన్నారు. దానికి ఏసీపీ రవీందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా సెక్రటరీలు మద్దెల శ్యామ్ కుమార్, గాదగోని బిక్షపతి, కొమ్ముక బాబు, జిల్లా యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ, చెన్నారావు పేట మండల మహిళా చైర్మన్ ముంజలక్ష్మి, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, కర్రి శివాజీ లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ప్రధానోపాధ్యాయులు

**- విమాన ప్రయాణానికి బయల్దేరిన విద్యార్థినులు..**

**రామగిరి:మే (పీసీడబ్ల్యూ న్యూస్):** రామగిరి మండలం బేగంపేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 26 2025 న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వేదికపై ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్ విద్యార్థులకు మీరు ఈ 10 వ తరగతి లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తే విమాన ప్రయాణ అవకాశాన్ని కల్పిస్తానని చెప్పడం జరిగింది.అందుకు గాను విద్యార్థులు చదివారు. అందులో ఇద్దరు మాత్రమే అత్యధిక మార్కులుతెచ్చుకున్నారు. అది కూడా అమ్మాయిలు,వారు కూడా నిస్సహాయ స్థితిలో ఉండ దం గమనార్హం.కూలీ పనిచేస్తేనే కుటుంబం గడిచే వారిది.తాపీ మేస్త్రి కూతురు పాగాల రసిత (558),కూలీ పనిచేసే కూతురు శ్రీమంతుల లోహిత(557) అత్యధిక మార్కులు సాధించారు. అనుకున్న మాట ప్రకారం వారిని విమాన ప్రయాణం ద్వారా వైజాగ్ ప్రయాణానికి తీసుకెళు న్న బేగంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్.నేను చెప్పిన మాటను ఛాలెంజ్ గా తీసుకుని చదివి వీరు అత్యధిక మార్కులు తెచ్చుకోవడం నాకు చాలా గర్వంగా,చాలా సంతోషంగా ఉందని చెప్పారు.పిల్లల తల్లిదండ్రులు,దాసరి రవి, గ్రామస్తులు, ప్రధా నోపాధ్యాయులైన రామ్ కిషన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సబ్సిడీపై జీలుగు విత్తనాలు

**మంథని మే (పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులు వ్యవసాయ క్షేత్రంలో సబ్సిడీ పై వచ్చే జీలుగా పచ్చిరొట్ట విత్తనాలను తీసుకొని తమ పొలాల్లో వేసుకొగలరని వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ శనివారం రోజున తెలిపారు.మంథని రైతు సేవ కేంద్రం లో 30 కిలోల జీలగ విత్తనాల బస్తాలు అందుబాటులో ఉన్నాయని కిలో జిలుగులు మొత్తం 142.5 రూపాయలు ప్రభుత్వం 50% సబ్సిడీ పోను71.25 రూపాయలు రైతు చెల్లించవలసి ఉంటుందన్నారు. కాబట్టి 30 కేజీల బస్తాకి రూ. 2137.50 రూపాయలు రైతు చెల్లించాలని రెండున్నర ఎకరాలకు 30 కిలోల బస్తా సరిపోతుందని మరింత సమాచారం కోసం మండల వ్యవసాయ అధికారిని సంప్రదించగలరని ఒక ప్రకటనలో తెలియజేశారు.



# మహిళల భద్రతా, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, పోక్సో అత్యాచార చట్టాలపై ఉపాద్యాయులకు అవగాహన సదస్సు

**● ఒక రోజు శిక్షణ ఇచ్చిన సంగారెడ్డి జిల్లా షీ-టీమ్స్, యస్-న్యాబ్, భరోసా సిబ్బంది**

**● మహిళలు మౌనం వీడి నిర్భయంగా ఫిర్యాదు చేయండి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పోక్సో అత్యాచార చట్టాల గురించి, యువత చెడు అలవాట్లకు కారణమైన మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై వివిధ పాఠశాలకు చెందిన ప్రభుత్వ ఉపాద్యాయిని, ఉపాద్యాలయులకు శనివారం తేది: 17.05.2025 నాడు సెయింట్ ఆర్నాల్డ్ ఉన్నత పాఠశాల, సంగారెడ్డి నందు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు జిల్లా ఎస్పీ అన్నారు.షీ-టీమ్స్ సభ్యులు మాట్లాడుతూ హిళల, బాలికల భద్రతకై షీ-టీం బృందాలు స్కూల్స్, కళాశాలలు, బస్ స్టాండ్ తదితర ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో నిరంతరం నిఘా వేస్తూ ఆకతాయిలకు చెక్ పెట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు మౌనాన్ని వీడి నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసేలా పిల్లలను ప్రోత్సహించాలని టీచర్స్ కు సూచనలు చేశారు. మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే జిల్లా షీ- టీం నెంబర్ 8712656772 కు కాల్ చేసి గాని వాట్స్ యాప్ ద్వారా గాని సమాచారం అందించాలని అన్నారు. భరోసా




బృందం సభ్యులు మాట్లాడుతూ 8 సంవత్సరాలోపు బాల,బాలికల పై జరిగే లైంగిక వేధింపులను పోక్సో కేసులు గా పరిగణించడం జరుగుతుందని, పోక్సో, అత్యాచార కేసులలో భరోసా సిబ్బంది కేసు నమోదు మొదలుకొని బాధితురాలికి వెన్నంటి ఉంటూ వారిలో ధైర్యాన్ని నింపుతూ.. మెడికో లీగల్ సేవాలను అందించడం జరుగుతుంది అన్నారు. పిల్లల సెల్ ఫోన్ లకు భానిసలై ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సపు వంటి సామాజిక మాద్యమాల ద్వారా అపరిచితులతో పరిచయాలు ఏర్పడి పోక్సో అత్యాచారం వంటి కేసులకు దారితీసే అవకాశం ఉంటుందని, పిల్లల ఫోన్ వినియోగంపై నిఘా వుంచాలని, పోర్న్ సైట్ లకు దూరంగా ఉండేలా చూడాలని, పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా చూడాలని అన్నారు. యస్-న్యాబ్ (సంగారెడ్డి - నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్) సభ్యులు జమాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలణకు యస్-న్యాబ్ ను ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తూ.. గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపడం జరుగుతుంది అన్నారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు అలవాటి పడి వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, వారు చెడు మార్గాలను అనుసరించకుండా బాల్యం నుండే మంచి మార్గంలో నడపాలని సూచించారు. తరుచూ పిల్లల అలవాట్లు, వారి స్నేహితులు వారు నివాసం ఉండే ప్రాంతాలను నిఘా ఉంచాలని, పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లు గుర్తించినట్లైతే యస్-న్యాబ్ నెంబర్ 8712656777 కు కాల్ చేసి సమాచారం అందించవలసిందిగా సూచిస్తూ.. పిల్లల పట్ల పిల్లల తల్లిదండ్రులు ఏ విధంగా ఉండాలని, వారి ప్రవర్తనలో మార్పులను ఎలా గుర్తించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా ఉపాద్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో షీ-టీమ్స్, యస్-న్యాబ్ మరియు భరోసా సిబ్బంది ఉపాద్యాయిని, ఉపాద్యాయులను అవగాహన కల్పింస్తూ శిక్షణ ఇచ్చారు

# హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయండి:బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్

**రామడుగు, మే 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ



జిల్లా కోశాధికారి వైద రామనుజం హాజరై మాట్లాడుతూ ఈ నెల 22 వ తేదీన జరిగే హిందూ ఏక్తా యాత్ర లో ప్రతి హిందూ బంధువులు అందరు పాల్గొని హిందూ ఐక్యత ను సంఘటితం చేయాలని కోరారుమాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి లు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,సీనియర్ నాయకులు కట్ట రవీందర్,జిట్టవేని అంజిబాబు, బద్ధం లాక్ష్మారెడ్డి,మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,మండల నాయకులు మునిగంటి శ్రీనివాస్ చారి,వంచ మనోజ్, బూత్ కమిటీ అధ్యక్షులు రాగం కనకయ్య, ఉత్తేమ్ కనుకరాజు,ధైవల తిరుపతి గౌడ్,వీర్ల రామచంద్రరావు,మండల శేఖర్,మడికంటిశేఖర్,హరీష్,కోటగిరి ప్రశాంత్ చారి,వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.